## గంటలోపే సొంతగూటికి..

మునిపల్లి,నవంబర్ 18: కాంగ్రెస్ నాయకులు రోజు.. రోజుకీ దారుణంగా తయారవుతున్నారని మునిపల్లి జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన తుడుం చంద్రయ్య కుటుంబ సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ కండువా కప్పుకున్న గంటలోపే మునిపల్లి జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్ గ్రామానికి చేరుకుని తుడుం చంద్రయ్య కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా మాట్లాడి తిరిగి బీఆర్ఎస్‌లో చేర్పుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు అబద్ధపు హామీలను ప్రచారం చేస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో పీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్, పార్టీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, నాయకులు ఉన్నారు.



మునిపల్లి : ఖమ్మంపల్లిలో చంద్రయ్యను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్



## ఎమ్మెల్యే వాహనం తనిఖీ

కల్హేర్, నవంబర్ 18 : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తన వాహనంలో కల్హేర్ మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో మహాదేవుపల్లి చౌరస్తా వద్ద అధికారులు వాహనాన్ని నిలిపి తనిఖీ చేశారు. ఎమ్మెల్యే అధికారులకు సహకరించారు.

## విద్యార్థుల అభ్యాసనపై అధ్యయనం

సిర్గాపూర్, నవంబర్ 18 : అంతర్గాం యూపీఎస్ పాఠశాలలో స్థానిక హెచ్ఎం భరత్ ఆధ్వర్యంలో పేరెంట్, టీచర్స్ సమావేశం జరిగింది. ప్రతి నెల మూడో శనివారం షెడ్యూల్ ప్రకారంగా పేరెంట్స్‌తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు పేరెంట్స్‌కు స్థానిక ప్రవేశగేటు వద్ద స్వాగతం పలికారు. అనంతరం సమావేశంలో విద్యార్థుల అభ్యాసన ప్రగతి, టీచర్ల బోధన అంశాలపై పేరెంట్స్‌తో అధ్యయనం చేశారు. అయితే తమ పిల్లల అభ్యాసన ప్రగతిపై పేరెంట్స్ సంతృప్తి చెందారు. కార్యక్రమంలో టీచర్ శివకుమార్ స్వామి, విద్యార్థులు ఉన్నారు.

## గంధం చెక్కల పట్టివేత

రాయికోడ్, నవంబర్ 18: గంధం చెక్కలను విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. శనివారం మండలంలోని సింగీతం గ్రామానికి చెందిన మహ్మద్ కుదుస్ తన ఇంట్లో గంధం చెక్కలు ఉన్నాయని నమదగిన సమాచారంతో నిందితుడి కుదుస్ ఇంట్లో తనిఖీ చేయడంతో 11కిలోల గంధం చెక్కలు దొరికాయి. వీటి విలువ రూ. 20వేల వరకు ఉంటుందన్నారు. గంధం చెక్కలను కలిగి ఉన్న వ్యక్తిని అరెస్ట్ చేశారు.



గంధం చెక్కలతో పట్టుబడ్డ మహమ్మద్ కుదూస్‌ను అరెస్ట్ చేసిన రాయికోడ్ పోలీసులు



కంగ్టి : బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



వట్‌పల్లి : మెడుకుంద్యాలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సతీమణి పద్మావతి

# అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తా

- నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి
- సకల జనుల సంక్షేమ సర్కార్ బీఆర్ఎస్
- తెలంగాణను నాశనం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ కుట్ర
- అందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం



కల్హేర్ : ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి

కల్హేర్/ నిజాంపేట్, నవంబర్ 18: దేశంలోనే గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మాసాన్‌పల్లి, కల్హేర్, మార్డి, ఫత్తేపూర్ గ్రామాలతో పాటు నిజాంపేట, బాచేపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి సీటు మరో నాయకుడికి పాలన పగ్గాలు అప్పజెప్పాలని ఒప్పందం కుదుర్చుకొని ఇద్దరూ కలిసి ప్రచారం చేస్తున్నారన్నారు.

దేశంలో పాలిస్తున్న రాష్ట్రాల్లో కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని వారు ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పాలనలో ప్రాంతాలన్నీ శాంతి యుతంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్‌ను గద్దెదింపేందుకు జాతీయ నాయకులు కుప్పలు కుప్పలుగా వస్తూ ప్రజలకు మాయమాటలు చెప్పి కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ప్రజా పరిపాలనంటే గద్దెనెక్కి ప్రజలను పట్టించుకోకుండా పోవడం కాదని, గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలను పరిష్కరించి సుపరిపాలన అందించడమేనన్నారు. అందుకు నిదర్శనం తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలననేనన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతూ బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్నారన్నారు.

**అభివృద్ధికి ఓటేయండి**

హత్నూర, నవంబర్ 18 : అభివృద్ధిచేస్తున్న పార్టీకి ఓటేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి సునీతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర లేబర్‌వెల్ఫేర్‌బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి కోరారు. శనివారం హత్నూర మండలంలోని పలుగ్రామాల్లో సునీతాలక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**జోరుగా ఇంటింటా ప్రచారం**

వట్‌పల్లి, నవంబర్ 18 : మండలంలోని మెడుకుంద్యా గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్ సతీమణి పద్మావతి ఇంటింటి ప్రచారం చేశారు.

శనివారం ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీపీ కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి శివాజీరావు, నాయకులు పాల్గొన్నారు.



హత్నూర : ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు



నాగల్‌గిద్ద : బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు



హత్నూర : కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరుతున్న రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి



రాయికోడ్ : దౌల్తాబాద్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వరాజుపాటిల్



కంగ్టి : భీంరాలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు





సిర్గాపూర్ : చీమల్‌పాడ్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కూతురు శ్రేయారెడ్డి, పార్టీ నాయకులు



నారాయణఖేడ్ : బీఆర్ఎస్‌లో చేరిన తండాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు



వట్‌పల్లి : మెడుకుంద్యాలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సతీమణి పద్మావతి